1

# పారంపర్యాలు, ఆచారాలు

*“మీరు అన్ని విషయములలో నన్ను జ్ఞాపకము చేసికొనుచు, నేను మీకు అప్పగించిన కట్టడలను (పారంపర్యములను) గైకొనుచున్నారని మిమ్మును మెచ్చుకొనుచున్నాను” (1 కొరింథీయులకు 11:2).*

ఏ అంశంమీదనైనా బైబిలు తీర్మానాలను పొందడానికి గాను, ప్రాథమిక భాషా సూత్రాలు, పదముల అర్థాలు, సరిగా ఉపయోగింపబడిన వ్యాకరణము, సందర్భం యొక్క సారాంశము గ్రహించవలసియుంటుంది. ఆలోచనలను, భావాలను తెలియ జేయడానికి (అందించడానికి) యివి సాధనాలు. పౌలు యిలా రాశాడు,

> ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికిని తెలియవు. దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్య జ్ఞానము నేర్పు మాటలతో గాక ఆత్మ సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, ఆత్మ నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము (1 కొరింథీయులకు 2:11–13).

క్రైస్తవ స్త్రీ అనే మన స్టడీకి సంబంధించి ఈ వచనాలలో రెండు ముఖ్యమైన సూత్రాలు ఉన్నాయి. మొదటిది, దేవుని మనస్సును మనం “తెలిసికొనడానికి” (ఎరగడానికి) గాను ఆత్మ ద్వారా దేవుడు తన ఆలోచనలను దైవప్రేరేపితులైన మనుష్యులకు బయలుపరచాడు. 1 కొరింథీయులకు 2:12లో “తెలిసికొనుటకు” అనేదానికి గ్రీకు పదం *ginosko,* అంటే, అనుభవంలోనుండి కలిగిన (రాబట్టబడిన) తెలివి, లేదా వివేకమును ఆధారము చేసికొని తీర్మానానికి వచ్చుట. చూచుట లేక గ్రహించుట అనేది *eidomen* అనే గ్రీకు పదంనుండి వచ్చింది. రెండవది, *logois* ఆయన ఆలోచనలను లేక సందేశాన్ని బయలుపరచడానికి దేవుడు “పదాలను” ఉపయోగించాడు (1 కొరింథీయులకు 2:13), మానవ వివేకము లేక తీర్మానమునుండి మాత్రమే ఈ సందేశాన్ని గాని లేక దేవుని మనస్సునుగాని అర్థం చేసికోలేం. ఆయన తన్నుతాను బయలుపరచుకొన్న “మాటల” అర్థం మీద మనం ఆధారపడవలసియుంది.

“మాటల” ద్వారా దేవుడు తన ఆలోచనలను తెలియజేశాడు అనే వాస్తవం మీద ఆధారపడి, ఆయన బయలుపరచినవి “తెలిసికొనడానికి” ఆ “మాటల” అర్థాన్ని మనం గ్రహించవలసియుంది. ఈ హేతువును బట్టి స్త్రీలకొరకైన ఆయన నమూనాకు సంబంధించిన దేవుని చిత్తాన్ని గ్రహించడానికి గాను మన పఠనములో కొన్నిసార్లు

పదాల అధ్యయనం అవసరమైయుంటుంది.

## పరంపర మరియు లింగధారిత పాత్రలు

ఎవరైతే దేవుని ప్రణాళికలో స్త్రీకి గల స్థానాన్ని మాట్లాడుతుంటారో, వాళ్లు తరచుగా "పరంపర," "పారంపారిక ఆచారాలని" అంటారు. "పరంపర," "పరంపరంగా" అన్న పదాలు ఒక తరంనుండి మరొక తరానికి అందజేసిన నిర్బంధాలేవీ లేని మామూలు ఆచారాలు. సమాజంలోని జన సమూహం ఒక్కొక్కప్పుడు ఇతరులకు వీటిని కట్టుబాట్లుగా కావిస్తుంది.

బైబిలు అవలోకనమునుండి, "పారంపర్యం" దానంతట అది మంచిదీ కాదు చెడ్డదీ కాదు. అది "పారంపర్యమని" భావింపబడుతుందా లేదా అనేదానికంటెను మించినదానిచే అది తీర్మానించబడాలి. బైబిలులో "పారంపర్యము" అనే పదం (గ్రీకు.: *paradosis*) "పైనుండి అందింపబడినది" అనే భావం కలిగియుంది. అడుగవలసిన మొదటి ప్రశ్న "అది ఎవరు అప్పగించారు?" అది దేవుని యొద్దనుండి వచ్చిందా? మనుష్యుల యొద్దనుండి వచ్చిందా? అడుగవలసిన రెండవ ప్రశ్న "ఇది దేవుడు శాసించిన పరిధిలోనికి వస్తుందా?" ఆయనకు సంబంధించినంతమట్టుకు, దేవుడు శాసించని పారంపర్యముల విషయంలో తటస్థంగా ఉంటాడు. దేశాలు, కుటుంబాలు, సమాజాలు, పాఠశాలలు, ప్రభువు సంఘపు స్థానిక సంఘాలు, యితర గ్రూపులు దేవుని వాక్యాన్ని ప్రక్కన పెట్టనంతవరకు పారంపర్యాలు కలిగియుండవచ్చు.

ఏ *paradosis* – "పారంపర్యం" లేక "అవసర చట్టము" – దేవుని యొద్దనుండి వచ్చిందైతే, అది దైవప్రేరేపితులగు బైబిలు లేఖకులచే బయలుపరచబడింది, మొదటి శతాబ్దపు క్రైస్తవులచే ఆచరింపబడింది అది నేడు అనుసరించబడవలసి ఉంది (1 కొరింథీయులకు 11:2; 2 థెస్సలొనీకయులకు 2:15; 3:6). ఈ పారంపర్యాలను ఎవడును తేలికగా మాట్లాడకూడదు. ఏదియెలాగున్నా, మనిషిచే పరిచయం చేయబడి లేక ప్రవేశపెట్టబడి దేవుని ఆజ్ఞను అతిక్రమించే ఏ పారంపర్యాన్నైనా అనుసరింపకూడదు (మత్తయి 15:3–9; మార్కు 7:6–13; కొలొస్సయులకు 2:8).

ఒక పారంపర్యాన్ని ఈ క్రింది పరీక్షలను ఉపయోగించి మూల్యనిర్ధారణచేయవచ్చు. (1) ఈ పారంపర్యము ప్రభువైన యేసునుండి యివ్వబడిందా? అయితే, దాన్ని మనం అనుసరించాలి (మత్తయి 28:20). (2) ఈ ఆచారము దేవునిచే ఖండించబడిందా? (ఉదాహరణకు, 1 యోహాను 5:21 చూడు.) ఖండించబడినదైతే, అది నిరాకరించ బడాలి. (3) ఒక ఆచరణ విషయములో దేవుడు ఎన్నుకొమన్నాడా? అయితే, ఆయన ఎన్నుకున్నదానికి మనం కట్టుబడియుండాలి. (హెబ్రీయులకు 7:12–14 చూడు.) దేవుడు ఎన్నికొన్నవి నిర్బంధించనప్పుడు, ఆయన వాక్యానికి అర్థముండదు. బైబిలులో పూర్వ నిర్ణయం లేక నమూన ఎప్పుడు కన్పించినా, అది నిబంధనగా భావించి, మానవ పారంపర్యాలకు పైగా దాన్ని గౌరవించాలి. (4) ఆ ప్రత్యేకమైన పరిధిలో దేవుడు ఏ విధమైన కోర్కె కోరనప్పుడు, ఆ పరిధిలో వెలిసే పారంపర్యాలను మనం అంగీకరించవచ్చు లేక నిరాకరించవచ్చు. (రోమా 14:2, 3 చూడు.)

## స్త్రీ పురుషుల పాత్రలు

మన సమాజాలలో, ఆయా సమయాలలోను, స్థలాల్లోను స్త్రీ పురుషుల పారంపర్య సంబంధమైన పాత్రలు మారవచ్చు. ఒకవైపు, స్త్రీ పురుషుల ఉద్వేగ సంబంధమైన మరియు మానసిక సంబంధమైన దానిపై ఆధారపడినందున కొన్ని పాత్రలైతే ఎన్నడూ మారక పోవచ్చు. అనేక విషయాలలో స్త్రీ పురుషులు ఒకేవిధంగా ఉంటారు, తక్కిన విధానాలలో వారు వ్యత్యాసంగా ఉంటారు. దేవుడు వారిని అలా సృష్టించాడు. ఆయన సృష్టికర్తయై ఉన్నందున, వారి వాస్తవిక జీవిత విధానానికి సంబంధించి ఒకరితో నొకరికి గల బాంధవ్యాలతో అతి శ్రేష్ఠమైన ఏర్పాట్లు ఆయన మాత్రమే ఎరుగును.

పురుషులును, స్త్రీలును వ్యత్యాసమైనవారే, ప్రత్యేకమైన బాధ్యతలుగలవారైయున్నా, వారి విలువపట్ల దేవుని వైఖరి బాధింపబడదు. ఆయన దృష్టిలో వారికి సమానమైన విలువ ఉంది. వారి స్వభావాలను బట్టి స్త్రీ పురుషులకు వ్యత్యాసమైన పాత్రలను, బాధ్యతలను దేవుడు వారికి ప్రసాదించాడు.

## పారంపర్యం, ఆచారాలు

ఆచారాలు, పారంపర్యాలు అనేవి సాధారణంగా ఒకే కోవకు చెందుతాయి. పదాలు ఒకే విధమైన భావాలు కలిగి ఉంటాయి: "ఆచారము" "ఒక ప్రత్యేకమైన గ్రూపు లేక ప్రాంతీయ జనులచే అభ్యసింపబడేదని" నిర్వచింపబడింది.[1] "పారంపర్యము" "ఒక తరమునుండి మరియొక తరానికి అందించబడిన నాగరికత, ప్రత్యేకంగా నోటి మాటవలన."[2] ఆచారంలో ఒక నాగరికత లేక సమాజము యిష్టపడిన ఒక అభ్యాసమును లేక విధానానంతా చేర్చబడియుండవచ్చు, ఎందుకంటే ఒక దానిని వారు సాధారణంగా ఆ విధానంలో చేయవచ్చు. పారంపర్యమంటే సమాజంలోని ఫలాని భాగాలలో ఒక అలవాటు గౌరవింపబడవచ్చు. ఎందుకంటే, అది ఒక తరమునుండి మరొక తరానికి అందించబడింది.

ఆచారాలకు సంబంధించిన బైబిలు దృక్పథం ఈ క్రింది సూత్రాలలోనికి వస్తుంది:

(1) కొన్ని ఆచారాలను క్రైస్తవులు అలవాటు చేసికోవాలి. ఎందుకంటె, అవి సమాజంచే బంధించబడిన నియమాలు. 1 పేతురు 2:13, 14 యొక్క భావం అతి శ్రేష్ఠంగా NASB తెలియజేస్తుంది: "మనుష్యులు నియమించు ప్రతి కట్టడకును ప్రభువు నిమిత్తమై లోబడియుండుడి. రాజు అందరికిని అధిపతియనియు, నాయకులు దుర్మార్గులకు ప్రతిదండన చేయుటకును సన్మార్గులకు మెప్పు కలుగుటకును రాజువలన పంపబడి నవారనియు వారికి లోబడియుండుడి." సమస్త మానవ "నియమాలకు" క్రైస్తవుడు లోబడాలి. (గ్రీకు: *ktisis;* అక్షరార్థంగా, "సృష్టి"). దేవుని శాసనాలను అతిక్రమించనంత మట్టుకు, మానవునిచే ఏర్పాటు చేయబడిన చట్టాలు మరియు ఆచారాలు యిందులో చేర్చబడ్డాయి. (అపొస్తలుల కార్యములు 5:29 చూడు.)

(2) వారు నివసించే నాగరికతకు అనుగుణ్యంగా కొన్ని ఆచారాలను అభ్యసింపవలసి యుంది. అలా చేయడం వలన ఆ సమాజంలోని నశించినవారిని చేరే అవకాశాలను

హెచ్చు చేస్తుంది. అదే ఆచరణ వేరే నాగరికతకు ప్రయోజనం లేకపోవచ్చు. పౌలు అన్యజనుల మధ్య ఉన్నప్పుడు, అతడు అన్యజనుడైయున్నట్టు ఉండేవాడు; అతడు యూదుల మధ్య, యూదుల ఆచారాలను అనుసరించేవాడు (1 కొరింథీయులకు 9:20). అతడు ఏ ఆచారాన్ని అనుసరించినా, క్రీస్తు యొక్క ఉపదేశాలను అతిక్రమించేదేదియు చేసేవాడు కాడు (1 కొరింథీయులకు 9:21).

పౌలు యొక్క ఆచరణ తిమోతికి సున్నతి చేయించడంలోను, తీతుకు సున్నతి చేయించక పోవడంలోను తేటగా ఉదహరింపబడుతుంది. తిమోతికి గ్రీసు దేశస్థుడైన తండ్రియు, యూదారాలైన తల్లియు ఉండినట్టు ఎరిగిన యూదులకు సువార్త ప్రకటించడంలో అభ్యంతరము కలుగకుండునట్లు అతడు తిమోతికి సున్నతి చేయించాడు (అపొస్తలుల కార్యములు 16:3). అయినా, యూదా వంశపారంపర్యం లేని తీతుకు సంఘం సున్నతి చేయించే ఏర్పాటును నిరాకరించాడు. సంఘం తీతు స్వాంతంత్ర్యములోనికి దురాక్రమణ చేయకుండునట్లు ప్రతిఘటించాడు (గలతీయులకు 2:3-5). సున్నతిలేని సహచరునితో ప్రయాణం చేస్తున్నట్టయితే యూదులు ఆలకించేవారు కారు గనుక తిమోతికి సున్నతి చేయించడం సువార్త ప్రకటించే పౌలు అవకాశాలను పెంచింది. మరోవైపు, తీతుకు సున్నతి చేయించడానికి సమ్మతించినట్టయితే యూదుల ఆచారాలను, చట్టాలను అన్యజనులలోనుండి వచ్చిన క్రైస్తవులమీద బంధించాలనే తప్పుడు సందేశాన్ని అది పంపియుండేదే.

(3) దేవునిచే వలదని చెప్పబడిన ఆచారాలలో క్రైస్తవులు నిమగ్నులై ఉండకూడదు. అన్యజనుల ఆచారాల్లో కొన్నింటిని పౌలు వెంబడించినా, చెడిపోవు జీవిత ఆచారాలను వెంబడించడానికి అతడును యితర క్రైస్తవులును అనుమతింపబడలేదు. పేతురు యిలా రాశాడు, "మనము పోకిరి చేష్టలు, దురాశలు, మద్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహ పూజలు మొదలైనవాటియందు నడుచుకొనుచు, అన్యజనుల ఇష్టము నెరవేర్చుటకు గతించిన కాలమే చాలును" (1 పేతురు 4:3). దేవుని కట్టుబాటులను అతిక్రమించే ఆచారాలు క్రైస్తవులకు నిషిద్ధం.

(4) కొన్ని ఆచారాలు తటస్థమైనవి కావచ్చు. ఈ ప్రాంతంలో క్రైస్తవులు వారి వారి వ్యక్తిగతమైన యిష్టాయిష్టాలకు విడిచిపెట్టబడతారు. సమాజంలో అలవాటుచొప్పున ఆయా భోజన పదార్థాలు తినవచ్చు తినకుండా పోవచ్చు. "తినువాడు తిననివాని తృణీకరింప కూడదు, తిననివాడు తినువానికి తీర్పు తీర్చకూడదు" (రోమా 14:3). తాను ఎన్నిక చేసికొన్న దానిని బట్టి క్రీస్తు ప్రభువు పని బాధింపబడకుండినట్టయితే, ఈలాటి విషయాల్లో క్రైస్తవులు ఆచారాన్ని వెంబడించే హక్కుగలవారై ఉంటారు.

(5) ప్రయోజనకరమైన ఆచారాలను క్రైస్తవులు స్థాపించవచ్చు కాని అవి ఎవరిని నిర్బంధించవు. ప్రభువైన యేసును, పౌలును తమ వాడుక చొప్పున ఉపదేశించడానికి సమాజ మందిరానికి వెళ్లేవారు (లూకా 4:16; అపొస్తలుల కార్యములు 17:2). ఆచరణలో అది వారికి మంచిదిగా ఉంది, కాని ఆలాటి ఆచారం క్రైస్తవుల మీద ఆధిపత్యం చేయదు.

(6) క్రైస్తవులు ఆలోచించవలసినదిగా దేవుడు ఆజ్ఞాపించిన ఆచారాలు కొన్ని సమాజాల్లో ఉంటాయి. ఇవి క్రైస్తవులను బద్ధులనుగా చేస్తాయి ఎందుకంటే అవి దేవునిచే ఆజ్ఞాపింపబడినవి, అవి సమాజ ఆచారాలైనందున కాదు. క్రైస్తవ సమాజం మీద బంధించే

నాగరికతలోని ఆచారాలు ఈ క్రింద ఉదహరింపబడ్డాయి.

ఎ. పెద్దలను తమ నాయకులుగా కలిగియుండే ఆచారం యూదులకుంది (మత్తయి 15:2; 16:21; లూకా 22:66; అపొస్తలుల కార్యములు 4:5). స్థానిక సంఘాల్లో కూడ పెద్దలు నియమించబడతారు (అపొస్తలుల కార్యములు 14:23; తీతు 1:5).

బి. యూదులు ప్రతి వారం కూడుకునేవారు (అపొస్తలుల కార్యములు 13:27; 15:21). క్రైస్తవులకు కూడా క్రమముగా వారపు కూడికలుంటాయి (అపొస్తలుల కార్యములు 20:7; 1 కొరింథీయులకు 16:2; హెబ్రీయులకు 10:25).

సి. ఒక కేసును తీర్మానించడానికి యూదులకు యిద్దరు సాక్షులు అవసరమై యుంటారు (ద్వితీయోపదేశకాండము 17:6; మత్తయి 26:60). ఒక విషయాన్ని నిజమని నిరూపించడానికి లేక ఒక నేరారోపణను సపోర్టు చేయడానికి యిద్దరు అంతకంటె ఎక్కువ మంది సాక్షులు కావాలి (2 కొరింథీయులకు 13:1; 1 తిమోతి 5:19).

డి. వివాహమనేది యూదులకును, అన్యజనులకును ఆచారమైయుంది. వివాహి తులైన స్త్రీ పురుషులు మాత్రమే కలిసి జీవించాలని దేవుడు ఎదురు చూస్తున్నాడు (రోమా 7:2, 3; 1 కొరింథీయులకు 7:2, 9).

ఇ. పవిత్రత పొందే కార్యక్రమాలకు ప్రక్షాళనములను, స్నానాలను యూదులు ఆచరిస్తారు (మార్కు 7:3, 4). యేసు రక్తముతో శుద్ధీకరింపబడడానికి దేవుడు నీటి సమాధిని కోరుతున్నాడు (మార్కు 16:16; అపొస్తలుల కార్యములు 2:38; 22:16; కొలొస్సయులకు 2:12, 13; ఎఫెసీయులకు 5:26).

*ఒక సమాజంలో అది ఆచారమని రుజువైనంత మాత్రంచేత అది దేవునికి కావలసిందని తిరస్కరింపబడదు.* వివాహపు స్వభావం, పాపాన్ని కడిగివేయడానికి ముంచడం, భార్య/భర్తల బాంధవ్యం, సంఘంలో స్త్రీ యొక్క పాత్ర, దేవునిచే బంధింపబడిన మరి ఏ యితర ఆచారమైన విధిగా చేయవలసినదైయుంది. నాగరికత సంబంధమైన ఆచారమో లేక సమాజపు అలవాటో దేవుడు ఆజ్ఞాపించినదే అయినంత మాత్రంచేత అది తక్కువ కట్టుబాటైయుండదు. సమాజం ఏమి చేస్తుంది ఏమి చేయదు అనేదానితో నిమిత్తం లేకుండ, దేవుని ఆజ్ఞలు కట్టుబాటు చేస్తాయి. “ఈ లోక మర్యాదను అనుసరింపక, ...” అని పౌలు అన్నప్పుడు (రోమా 12:2), సమాజపు పాపభరితమైన అలవాట్లనుండి దూరంగా తొలిగిపొమ్మని అతడు ఉద్దేశించాడే గాని; అది నాగరిక ఆచారమైనందున దేవుడు ఆజ్ఞాపించినదానిని మనం విడిచిపెట్టాలని అతడు ఉద్దేశించ లేదు. “ఒక కాలంలో నాగరికతలో దానికి ఆధారమున్నందున ఒక ఉపదేశాన్ని క్రైస్తవులు కేవలం త్రోసివేయలేరు.”[3]

స్త్రీ యొక్క పాత్ర, బాధ్యతలను గూర్చి వ్యవహరించడంలో, బైబిలు నాగరికతకు నివేదించుకొనదు. కాని, దేవుడు సంకల్పించిన సృష్టి క్రమానికిని, దేవుని చట్టానికిని నివేదించుకొంటుంది:

> ఏలయనగా స్త్రీ పురుషునినుండి కలిగెనే గాని పురుషుడు స్త్రీనుండి కలుగలేదు. మరియు స్త్రీ పురుషునికొరకే గాని పురుషుడు స్త్రీకొరకు సృష్టింపబడలేదు (1 కొరింథీయులకు 11:8, 9; 1 తిమోతి 2:13 చూడు).
>
> స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను; వారు లోబడియుండవలసినదే

గాని, మాటలాడుటకు వారికి సెలవు లేదు. ఈలాగు ధర్మశాస్త్రమును చెప్పుచున్నది (1 కొరింథీయులకు 14:34).

ఆమె పాత్రకు ఆచారాలు ఆధారమైనట్టు ఎన్నడు చెప్పబడలేదు.

ఇక్కడ ఒక ఉదాహరణను చూద్దాం. “పవిత్రమైన ముద్దు” అనేది ఆచారమే గాని కట్టుబాటు కాదని కొందరన్నారు. ఈ ఉదాహరణను ఆధారం చేసికొని, దేవుని యొక్క యితర ఆజ్ఞలు కట్టుబాటుకు సంబంధించని ఆచారాలుగా కొట్టివేయజూచారు. “పవిత్రమైన ముద్దుకు” సంబంధించిన ప్రతిపాదనలు (రోమా 16:16; 1 కొరింథీయులకు 16:20; 2 కొరింథీయులకు 13:12; 1 థెస్సలొనీకయులకు 5:26) మరియు “ప్రేమగల ముద్దు” (1 పేతురు 5:14), వందనపు ముద్దు ఎలా యివ్వాలో క్రమపరచుతుంది; ముద్దు అనేది ఆజ్ఞ కాదు. ఆ సమాజంలోని ప్రజలు అంతకు ముందునుండే అలా సాధారణంగానే స్వాగతం చెప్పుకొంటున్నారు. ముద్దుతో ఒకనికొకడు వందనములు చేసికోవాలని పౌలు ఆజ్ఞాపించనవసరం లేదు. వారు పెట్టుకునే ముద్దును ఏలుబడి చేయడానికి శాసనం యివ్వబడింది. అది కామ సంబంధమైన, ఇంద్రియ సంబంధమైన ముద్దు కాదు, అది “పవిత్రమైన ముద్దు,” “ప్రేమ ముద్దు.”

“క్షేమంగా కారు నడుపు” అని తండ్రి తన బిడ్డకు చెప్పవచ్చు. నొక్కి చెప్పింది “నడపడం” మీద కాదు “క్షేమంగా” అనే దానిమీద. ఆ యువకుడు కారు నడుపుతాడని ఎరిగియుండగా, కారు నడుపుమని తండ్రి వానికి ఆజ్ఞ యివ్వడం కాదు. “క్షేమంగా” అనే మాటమీద నొక్కి చెప్పడంలో ఎలా నడిపించాలో ఉపదేశించడమే ఉద్దేశం. పవిత్రమైన ముద్దు విషయంలో కూడ అదే నిజం. ఆజ్ఞ “ముద్దు” పెట్టుకొనుమని కాదు. సమాజంలో సాధారణంగా ఆచరణలో ఉన్న ముద్దును క్రమపరచడం.

1 కొరింథీయులకు 11:2–16లో స్త్రీలు తలమీద ముసుకు వేసికొనే పౌలు చర్చ యొక్క వ్యాఖ్యానం కేవలం ఆచారాల మీద ఆధారం చేసి యితరులు దేవుని ఆజ్ఞలను త్రోసివేయజూచారు.[4] దేవుని ఆచారాలను అనుసరించుడని క్రైస్తవులకు ఆజ్ఞాపించినట్టు ఈ లేఖన భాగం నిరూపించదు. గ్రీకు, రోమా ప్రపంచంలోని స్త్రీలు, తూర్పు ప్రాంతపు స్త్రీలవలె గాక, సాధారణంగా ముసుకులు వేసికోరు. Richard Oster యిలా అన్నాడు,

> ఒక అవలోకనమునుండి, లేఖనాల్లో ప్రతిదీ నాగరికతను వెలిబుచ్చుతుంది. అవి పవిత్రమైన ముద్దులేగాని, నీట ముంచడాలు గాని, సిలువ వేయబడడాలు గాని, ఈ సిద్ధాంతాలు, ఆచరణలు ఆయా నాగరికతలలోను, నాగరికతలద్వారాను, ఆయా నాగరికతల భాషల్లోను వ్యక్తపరచబడ్డాయి. అందునుబట్టి, లేఖనాల్లోని బహు ప్రాథమిక సిద్ధాంతాలలో కొన్ని “నాగరికత పరిమాణం” ఉన్నందున “విధిగా చేయవలసిన దానికిని” లేదా “నిత్యమైనదానికిని” విరోధంగా “నాగరికత” అనే గొయ్యిను తవ్వట తగని పని. క్రొత్త నిబంధన లేఖనాల్లో ఏది శాశ్వతమయ్యింది కాదని గాని, క్రొత్త నిబంధన లేఖనాల్లో ప్రతిదీ శాశ్వతమయ్యిందని గాని పాయింటు కాదు. అయితే, నా పాయింటు ఏమంటే, క్రొత్త నిబంధననుండి ప్రస్తుతానికి మనలను ఏది విధిగా బంధించును, ఏది విధిగా బంధించదు అనేది సత్యమును మరియు నాగరికతను విడదీయ ఆధారం కాదు. బైబిలు సత్యమంతా నాగరికత అనే దుస్తులు ధరించుకున్నందున, మనం నాగరికత అని గుర్తించేది, వాస్తవానికి, నవ ప్రపంచం మీద యింకను బంధించునని

భావించడం శ్రేష్ఠంగా కన్పిస్తుంది.[5]

## పారంపర్యము మరియు బయల్పాటు

స్త్రీ పురుషుల మధ్య దేవుడు ఉద్దేశించిన బాంధవ్యం కొరకైన ఏ పరిశోధనయైనా, బయల్పాటుతో ఆరంభం కావాలి. సత్యంలోనికి పొరపాటున అనుభవం, ఆచారం, తర్కం పడవచ్చు. కాని, స్థిరమైన ఆధారం బయలుపరచబడిన దేవుని వాక్యంలోనే కన్పిస్తుంది.

స్త్రీ అనే అంశానికి సంబంధించిన లేఖనాలను జాగ్రత్తగా (శ్రద్ధగా) ఆలోచించడంతో మనం ఈ పఠనం చాద్దాం. ఊహలను, పనికిమాలిన ఆలోచనలను, ముందుగా నిర్ణయించుకున్న తీర్మానాలను తొలిగించడానికి ప్రయాసపడదాం. వీటిని పూర్ణంగా తొలిగించటం మానవత్వంనుండి దేవత్వంలోనికి అడుగు పెట్టడం అవుతుంది. ఇది వీలుకానందున, ఉద్వేగాలతోను, పక్షపాత బుద్ధితో పూర్ణంగా నిండియున్న ఈ అంశాన్ని సమీపించినప్పుడు ఎంత రుజు మార్గంలో (విషయ నిష్ఠతో) వెళ్ల వీలుంటుందో అంత రుజు మార్గంలో వెళ్లుదాం. "ఈ అంశాన్ని గూర్చి దేవుడు ఏమి చెప్పదలచుకున్నాడు?" అనే ప్రశ్నకు మనమందరం యథార్థమైన జవాబును వెదకాలి. దీన్ని మన గమ్యంగా చేసికొంటే, మనం సరియైన తీర్మానాలకు వచ్చి చేరుకోవాలి.

మహా విద్యావేత్తలు పండితులైన అనేకులు ఈ అంశం మీద ఏకాభిప్రాయానికి రాని కారణాన ఈ అంశం మీదనున్న సత్యాన్ని పరీక్షించడానికి మనం ఏ సాకూ చెప్పకుందాం. మన పఠనంలో యిది మనలను నిరాశపరచినట్టయితే, ఏ అంశంమీదను మనం ఎన్నడూ సత్యాన్ని వెదకలేం. మనం ఆలోచన చేసే దాదాపు ప్రతి అంశం పండితులైనవారు వ్యత్యాసమైన అభిప్రాయాలతో చదివారు. మనం చదువుతూ ఉండగా, ఒకరిపట్ల ఒకరు ప్రేమ గలిగియుండి, మరొక వ్యక్తి యొక్క మనస్సాక్షి మీద మన తీర్మానాలను నిర్బంధించకుండుటకు వెదకుదాం. ఇతరుల చర్యలు దేవునితో మనకున్న సంబంధాన్ని బాధించనంతవరకు ఏకత్వాన్ని మెయిన్‌టెయిన్ చేయడానికి మనం మన స్వాతంత్ర్యాన్ని కోల్పోవలసి వస్తుంది.

## ముగింపు

ప్రభువైన యేసువారి మాటల్లో మనం నిలిచియుంటే, మనం సత్యాన్ని గ్రహించవచ్చు (యోహాను 8:31, 32). భక్తి (మత) సంబంధమైన సమస్త కార్యములలో యిది మన అప్రోచ్ అయ్యుండాలి.

స్త్రీ పురుషుల పట్ల దేవుని చిత్తాన్ని నేర్చుకొన వెదకడంలో సరియైన పంథా ఏమంటే తెరువబడిన మనస్సుతో ఆయన వాక్యాన్ని పఠించడం. స్త్రీలకు సంబంధించి దేవుని పారంపర్యాలు, ఆయన ఆజ్ఞలను గ్రహించడానికి యథార్థంగా ప్రయాసపడదాం. సత్యం దేవుని వాక్యంలో ఉంది, మనుష్యుల ఆజ్ఞలలో, ఉపదేశాలలో లేదు (తీతు 1:14; కొలొస్సయులకు 2:22 చూడు).

సూచనలు

[1]*The American Heritage Dictionary,* 3d ed., s.v. "custom." [2]Ibid., s.v. "tradition." [3]Everett and Nancy Ferguson, "NT Teaching on the Role of Women in the Assembly," *Gospel Advocate* (October 1990): 30. [4]1 కొరింథీయులకు 11, స్త్రీ ముసుకు వేసికొనడం, అనుబంధ వ్యాసాలు ఈ సంచికలో చూడు. [5]Richard E. Oster, Jr. "Culture or Binding Principle - A Study of Head Coverings, Hairstyles, Etc. (1 కొరింథీయులకు 11:16 )." *Harding University 67th Annual Lectureship* (1990): 428.